- శబరిమల తొక్కిసలాటలో బాలిక మృతి
- ఇఫ్తార్ విందుకు యునెస్కో గుర్తింపు
- మారిటల్ రేప్ నేరంకాదు: అలహాబాద్ హైకోర్టు
- టెన్నెసీలో తుఫాన్ బీభత్సం.. ఆరుగురు మృతి
- మహిళలపై యాసిడ్ దాడుల్లో బెంగళూరు టాప్

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




ఐరన్ సప్లిమెంట్లతో హైపర్ టెన్షన్!

అతిగా వాడితే డయాబెటిస్ ముప్పు

ఐరన్‌ను సహజంగా పొందడమే ఉత్తమం

జాతీయ పోషకాహార సంస్థ సూచన › 3


సోమవారం MONDAY 11.12.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 10+8 Pages: 10+8 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 166 ‖ వెల (Price) రూ.6.50 | త్రయోదశి

సోమవారం, సూర్యోదయం: 6-36, సూర్యాస్తమయం: 5-42. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి ఉదయం 7-11 వరకు, తదుపరి చతుర్దశి మర్నాడు ఉదయం 6-24 వరకు. నక్షత్రం: విశాఖ పగలు 12-14 వరకు. వర్జ్యం: సాయంత్రం 4-11 నుంచి సాయంత్రం 5-46 వరకు. రాహుకాలం: ఉదయం 7-59 నుంచి ఉదయం 9-22 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-31 నుంచి పగలు 1-15 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-44 నుంచి పగలు 3-28 వరకు. అమృతకాలం: రాత్రి 1-40 నుంచి పగలు 3-14 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## మంత్రులకు చాంబర్లు

సచివాలయంలో కేటాయింపు

1 నుంచి 5 అంతస్తుల వరకు

11 మంది మంత్రులకు పేషీలు

సీఎస్ ఉత్తర్వులు జారీ › 3

## ఇక ట్రక్కుల్లో ఏసీ క్యాబిన్లు › 5

తప్పనిసరి చేసిన కేంద్రం

2025 నుంచి అమల్లోకి



## మేనల్లుడే వారసుడు › 5

ప్రకటించిన మాయావతి


బీఎస్పీ తదుపరి అధినేతగా 28 ఏండ్ల ఆకాశ్ ఆనంద్

## ఛత్తీస్‌గఢ్ సీఎంగా విష్ణుదేవ్ సాయ్

రమణ్‌సింగ్‌ను పక్కనబెట్టి, మాజీ కేంద్రమంత్రికి బీజేపీ అవకాశం

సాయ్‌ను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకొన్న ఆ పార్టీ ఎమ్మెల్యేలు

అజిత్ జోగి తర్వాత సీఎం బాధ్యతల్లోకి ఆదివాసీ నేత › 5



› 4

## కొంపముంచిన గూగుల్ మ్యాప్

గౌరవెల్లి ప్రాజెక్టులోకి వెళ్లిన డీసీఎం

ఈదుకుంటూ బయటపడిన డ్రైవర్


## ఆర్టికల్ 370పై నేడు తీర్పు

వెల్లడించనున్న సుప్రీంకోర్టు

జమ్ముకశ్మీర్‌లో భద్రత కట్టుదిట్టం

తీర్పు సానుకూలంగా వస్తుందని గుప్కార్ కూటమి ఆశాభావం

కోర్టు తీర్పును అందరూ గౌరవించాలని బీజేపీ సూచన › 8



## దేశమంతా నీటి కరువు

36% దేశంలోని జిల్లాల్లో తీవ్రదుర్భిక్షం



# తెలంగాణ కల్పతరువు

### పలు రాష్ట్రాల్లో వర్షాభావం.. అడుగంటిన భూగర్భజలం


వట్టిపోయిన ప్రాజెక్టులు.. ఎండిపోతున్న పంటలు

కరువు పీడిత ప్రాంతాలను ప్రకటిస్తున్న రాష్ట్రాలు

తెలంగాణలో భిన్నదృశ్యం.. సమృద్ధిగా తాగు, సాగునీరు

*దేశమంతా నెలకొన్న వర్షాభావ పరిస్థితులు పలు రాష్ట్రాలను కరువు కోరల్లోకి నెడుతున్నాయి. వర్షపాత లోటు, జలసంరక్షణ చేపట్టకపోవడం, జలాశయాల నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచుకోని ఫలితంగా దేశంలోని 36శాతం జిల్లాల్లో కరువు ఛాయలు కమ్ముకున్నాయి. మరోవైపు తెలంగాణలో భిన్నదృశ్యం కనిపిస్తున్నది. బహుముఖ వ్యూహాల ఫలితంగా సమృద్ధిగా తాగు, సాగునీరు అందుబాటులో ఉన్నది. గత8 ఏండ్లలో రాష్ట్రంలో ఏ ఒక్క మండలాన్నీ కరువు పీడిత ప్రాంతంగా ప్రకటించాల్సిన అవసరం రాలేదు.*

హైదరాబాద్, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ): దేశాన్ని కరువు రక్కసి కాటేస్తున్నది. ప్రజలతోపాటు పశువులకు, వ్యవసాయ వినియోగానికి నీటి కొరత ఏర్పడటంతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలను కరువు పీడిత ప్రాంతాలుగా నిర్ధారించింది. వర్షపాత లోటు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, జలసంరక్షణ చర్యలు చేపట్టకపోవడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోకపోవడం, సమర్థమైన నీటి యాజమాన్య పద్ధతులు పాటించకపోవడం, అటవీ నిర్మూలన తదితర అంశాలు కరువుకు ప్రధాన కారణాలని పలు నివేదికలు తేల్చిచెప్తున్నాయి. సాధారణ సగటు కంటే 90% తక్కువ వర్షపాతం నమోదైతే వాతావరణ కరువుగా.. నేలలో తేమ తక్కువగా ఉండటంతోపాటు నీటిపారుదల వ్యవస్థ పరిధిలోని సాగు విస్తీర్ణంలో 30% కంటే తక్కువగా పంటలు సాగు అవడాన్ని వ్యవసాయ కరువుగా పేర్కొంటారు. ప్రతికూల › 2వ పేజీలో






యశోదలో చికిత్సపొందుతున్న బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆదివారంనాడు పరామర్శిస్తున్న సీఎం రేవంత్. చిత్రంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వైద్యులు.

# కేసీఆర్‌కు రేవంత్ పరామర్శ

### ఆరోగ్య పరిస్థితిపై కేటీఆర్, వైద్యులను అడిగి తెలుసుకొన్న సీఎం

త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష.. మంత్రులతో కలిసి దవాఖానకు

బీఆర్‌ఎస్ అధినేతకు పలువురు ప్రముఖులు, నేతల పరామర్శ

హైదరాబాద్, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకొని అసెంబ్లీకి రావాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తుంటి ఎముక మార్పిడి శస్త్ర చికిత్స జరిగి సోమాజిగూడ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న కేసీఆర్‌ను ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటలకు రేవంత్ పరామర్శించారు. రేవంత్ రాగానే బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దగ్గరుండి కేసీఆర్ దగ్గరికి తీసుకెళ్లారు. కేసీఆర్‌కు నమస్కరించిన రేవంత్.. ఆయన ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకొన్నారు. అందుతున్న వైద్యసేవలు, కేసీఆర్ ఆరోగ్యస్థితిగతులపై డాక్టర్ ఎంవీ రావు బృందాన్ని ఆరా తీశారు. రేవంత్ వెంట మంత్రి సీతక్క, మాజీ మంత్రి షబ్బీర్ అలీ రాగా, పరామర్శ సమయంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి తదితరులు అక్కడ ఉన్నారు.

#### కేసీఆర్ సలహాలు అవసరం: సీఎం

ప్రభుత్వానికి, ప్రజలకు కేసీఆర్ సలహాలు, సూచనలు అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కేసీఆర్‌ను పరామర్శించిన అనంతరం రేవంత్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ ప్రమాదవశాత్తు కింద పడ్డారని, శస్త్ర చికిత్స అనంతరం వారి ఆరోగ్యం కుదుటపడుతున్నదని చెప్పారు. కొంతకాలం విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారని పేర్కొన్నారు. కేసీఆర్‌కు › 2వ పేజీలో



అయోధ్యలో నిర్మిస్తున్న ఆలయంలో రామ్‌లల్లా విగ్రహాన్ని ప్రతిష్ఠించే గర్భగుడికి తుదిమెరుగులు దిద్దేపనిలో నిమగ్నమైన కార్మికులు

# జనవరి 22నే రామ ప్రతిష్ఠ

### అయోధ్య రామమందిర నిర్మాణ కమిటీ స్పష్టీకరణ

*ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న రామమందిరంలో రాముని ప్రాణప్రతిష్ఠ వచ్చే ఏడాది జనవరి 22న నిర్వహించాలని నిర్ణయించినట్టు రామమందిర నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. రామమందిర నిర్మాణ పనులపై సమీక్షించిన తర్వాత గతంలోనే నిర్ణయించిన జనవరి 22వ తేదీనే ప్రాణప్రతిష్ఠ జరపాలని నిశ్చయించామన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. దేవాలయంలో రాముని విగ్రహాన్ని ప్రతిష్ఠించే గర్భగుడికి సంబంధించిన చిత్రాలను శనివారమే విడుదల చేశామని అన్నారు. గర్భగుడి నిర్మాణం, లైటింగ్ ఏర్పాట్లు కూడా పూర్తి చేశామని చెప్పారు. వేద పండితుడు వారణాసి లక్ష్మీకాంత్ నేతృత్వంలో ప్రాణప్రతిష్ఠ వైదిక ఆచార క్రియలు జనవరి 16న ప్రారంభమవుతాయని తెలిపారు.*

# గిరిజనుడి లాకప్‌డెత్!

### భూవివాదం విచారణలో వ్యక్తి మృతి

నల్లగొండ జిల్లా చింతపల్లిలో ఘటన

పోలీసులు కొట్టడం వల్లేనని సూర్యానాయక్ బంధువుల ఆందోళన

హెడ్ క్వార్టర్‌కు చింతపల్లి ఎస్సై అటాచ్



నీలగిరి, డిసెంబర్ 10: నల్లగొండ జిల్లా చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం లాకప్‌డెత్ జరిగింది. చింతపల్లి మండలం పాలెంతండాకు చెందిన సూర్యానాయక్(50)కు ఆయన సోదరుడికి మధ్య కొంతకాలంగా భూవివాదం కొనసాగుతున్నది. ఇందులో అన్నదమ్ములు ఒకరిపై ఒకరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. ఎస్సై సతీశ్‌రెడ్డి ఆదివారం సాయంత్రం సూర్యానాయక్‌తోపాటు అతని సోదరుడిని పోలీస్ స్టేషన్‌కు పిలిచి విచారణ జరిపారు. ఈ క్రమంలో సూర్యానాయక్ హైబీపీతో స్టేషన్‌లోనే కింద పడిపోయాడు. వెంటనే అతడిని బంధువులు, పోలీసులు దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మరణించాడు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాన్ని › 4వ పేజీలో



# ఇది ఒక జీబీ కథ

### గిగాబైట్‌ది నాలుగు దశాబ్దాల చరిత్ర

2014లో జీబీ డాటా విలువ రూ.269

ఇప్పుడు రూ.10 కే అందుబాటులో

నాలుగురెట్లు పెరిగిన బేస్ స్టేషన్లు

దశాబ్దంలో 70 రెట్లు పెరిగిన డాటా స్పీడ్

త్వరలో జీబీపీఎస్‌లో ఇంటర్నెట్ స్పీడ్

**నా పేరు జీబీ.. పూర్తి పేరు 'గిగా బైట్'.. ఫోన్ వాడేవాళ్లందరికీ సుపరిచితం. ఫోన్‌లో స్టోరేజీని చెప్పాలన్నా.. ఇంటర్నెట్ వాడకాన్ని కొలవాలన్నా.. నా పేరు తలుచుకోవాల్సిందే. ఇప్పుడు మీ ఫోన్లలో, ల్యాప్‌ట్యాప్‌లలో, కంప్యూటర్లలో రోజుకు జీబీలకు జీబీలు డాటా వాడేస్తున్నారు.**

*ఒకటి రెండు జీబీలతో మొదలైన మొబైల్ స్టోరేజీ కెపాసిటీ.. ఇప్పుడు టీబీల్లోకి (టెరాబైట్లు) వెళ్లిపోయింది. ల్యాప్‌ట్యాప్‌లు, సిస్టమ్‌ల సంగతి చెప్పనక్కర్లేదు. జీబీల సంగతే క్రమంగా మరిచిపోయే దశకు వచ్చేశాం. ఇప్పుడు నా విలువ కాస్త తగ్గింది.. కానీ ఒకప్పుడు నా స్థాయే వేరు. ఒకప్పుడు అంటే.. డిజిటల్ యుగం ప్రారంభం అయిన మొదటి రోజుల్లో నా వైభోగం ఎలా ఉండేదో తెలుసా? జీబీ అనే పదానికి చాలా విలువ ఉండేది. ఒక జీబీ డాటా కొనడం అంటే పెద్ద టాస్క్.. ఫోన్‌లోనో, ల్యాప్‌ట్యాప్‌లోనో ఒక జీబీ ర్యామ్ ఉంటే అదో గొప్పగా ప్రజలు చర్చించుకొనేవారు.*

హైదరాబాద్, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ): నా ప్రస్థానం నాలుగు దశాబ్దాల కిందట మొదలైంది. అంతకుముందు అంతా కేబీ (కిలోబైట్లు), ఎంబీ (మెగాబైట్లు)లదే రాజ్యం. 1980లో ఐబీఎం కంపెనీ మొదటిసారిగా ఒక జీబీ నిల్వ సామర్థ్యం కలిగిన హార్డ్ డ్రైవ్‌ను అభివృద్ధి చేసింది. దానికి 'ఐబీఎం 3380' అని పేరు పెట్టారు. ఇప్పుడంటే చిన్న చిప్‌లోనే వందల జీబీలు పడుతున్నది కానీ.. నేను పుట్టినప్పుడు హార్డ్ డిస్క్ సైజ్ ఎంతుండేదో తెలుసా?.. ఒక ఫ్రిజ్ పరిమాణంలో ఉండేది. దాని బరువు ఎంతో ఊహించగలరా?.. ఏకంగా 250 కిలోలు. అప్పట్లో ఒక జీబీ హార్డ్ డిస్క్ విలువ 81 వేల నుంచి 1.42 లక్షల › 4వ పేజీలో

# 10 నిమిషాలకో... పిల్లాడికి క్యాన్సర్!

ప్రతి ఐదేండ్లకు 12 శాతం పెరుగుతున్న రోగుల సంఖ్య

### ప్రపంచ క్యాన్సర్ బాధిత పిల్లల్లో 20 శాతం భారత్‌లోనే

చికిత్స అందక చనిపోతున్న 70 శాతం మంది బాధితులు

దేశంలో ప్రతి ఏడాది 13 లక్షల మంది పెద్దలకు మహమ్మారి

హైదరాబాద్, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ): క్యాన్సర్.. ఈ పేరు వినగానే భయంతో వణికిపోతాం. ఈ క్యాన్సర్ మహమ్మారిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) నివేదికలో ఆందోళనకర విషయాలు వెల్లడయ్యాయి. భారత్‌లో ప్రతి ఏడాది దాదాపు 50 వేల మంది పిల్లలు క్యాన్సర్ బారిన పడుతున్నారట. అంటే ఈ లెక్కన గంటకు ఆరుగురు, ప్రతి పది నిమిషాలకు ఒకరు చొప్పున క్యాన్సర్‌కు గురవుతున్నారు. క్యాన్సర్ బాధిత చిన్నారుల్లో కూడా 43.2 శాతం మంది బ్లడ్ క్యాన్సర్ బాధితులే కావడం గమనార్హం. భారత్‌లో క్యాన్సర్ బారిన పడిన పిల్లల్లో 70 శాతం మంది వివిధ కారణాలతో సరైన చికిత్స అందక చనిపోతుంటే.. అభివృద్ధి చెందిన దేశమైన అమెరికాలో › 8వ పేజీలో




- డబ్ల్యూహెచ్‌వో నివేదిక ప్రకారం క్యాన్సర్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషానికి 17 మంది చనిపోతున్నారు.
- భారత్‌లో ప్రతి 10 మంది క్యాన్సర్ రోగుల్లో ఏడుగురు మరణిస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో క్యాన్సర్‌తో చనిపోయే వారి సంఖ్య ముగ్గురు లేదా నలుగురిగా ఉన్నది.
- ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో క్యాన్సర్ రోగుల మరణాల రేటు రెట్టింపుగా ఉన్నది.
- భారత్‌లో ప్రతి 2 వేల మంది క్యాన్సర్ రోగులకు ఒక వైద్యుడు ఉంటే, అమెరికాలో ప్రతి 100 మంది రోగులకు ఒక డాక్టర్ ఉన్నాడు. అంటే మన కంటే అమెరికాలో కాన్సర్ సంబంధిత వైద్యుల సంఖ్య 20 రెట్లు ఎక్కువ.
- ఒక అంచనా ప్రకారం 2025 నాటికి మన దేశంలో 15 లక్షల 70 వేల మంది క్యాన్సర్ రోగులుంటారు.